క్లుప్తంగా

చేతుల శుభ్రతలో నిర్లక్ష్యం చేయొద్దు



చేతుల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మాకవరపాలెం: చేతుల శుభ్రతపై విద్యార్థులు నిర్లక్ష్యం చేయొద్దని హెచ్‌ఎం గిడ్డినాయుడు సూచించారు. స్వచ్ఛత పఖ్వాడాలో భాగంగా శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు, తర్వాత సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. లేకుంటే క్రిముల కారణంగా రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ఇదే విషయాలను ఇంటి వద్ద తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకోటలో వైద్య శిబిరం

రావికమతం: కొత్తకోట భక్తాంజనేయ స్వామివారి ఆలయం వద్ద శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ముగ్గురు వైద్యులు రోగులను పరీక్షించి మందులిచ్చారు. పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు పీవీఎస్‌ఎన్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

కేజీబీవీలో దోమల నివారణ మందు పిచికారీ

మాడుగుల: సురవరం కేజీబీవీలో దోమల నివారణకు గాను రసాయనాలు పిచికారీ చేశారు. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను అరికట్టడంలో భాగంగా ఏసీఎం రసాయనాన్ని ఇక్కడి 45 గదుల్లో పిచికారీ చేశారు. 256 మంది విద్యార్థినులున్న ఈ విద్యాలయంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. కిచెన్‌లో ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి ఎస్వీ రమణ, కార్యదర్శి బి.ప్రసాద్, హెచ్‌ఎస్ మహేష్, హెల్త్ అసిస్టెంట్ కె.నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం కొండమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సర్క్యులర్ రద్దు చేయాలి

పరవాడ: ఎన్టీపీసీ యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల ఫోన్లను ప్లాంటు లోపలికి అనుమతించబోమనడం దుర్మార్గమన్నారు.

వరి సాగుకు ఊపిరి పోసిన వర్షం



వరి పొలంలో చేరిన వర్షపు నీరు

మాడుగుల రూరల్: వేసవి ధాటికి దీటుగా కాస్తున్న ఎండలతో ఇటీవల వేస్తున్న వరినాట్లు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు వరుణుడు కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. శనివారం సాయంత్రం కురిసిన వర్షం వరినాట్లుకు ఊపిరి పోసింది. అరగంట సేపు మోస్తరుగా వర్షం కురిసింది.

చోడవరంలో భారీ వర్షం



చోడవరంలో ఈదురు గాలులతో కురుస్తున్న వర్షం

చోడవరం: వరుణుడు కరుణించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. వర్షం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చోడవరం పరిసరాల్లో సుమారు 20 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకూ ఎడతెరిపిలేకుండా కురడంతో రోడ్లపై వర్షపునీరు పొంగి ప్రవహించి పొలాల్లోకి చేరింది. దీంతో చివరి దశలో దమ్ములు పట్టి సిద్ధంగా ఉంచిన పొలాల్లో వర్షం నీరు చేరడంతో వరి నాట్లు వేసేందుకు అనుకూలంగా మారింది. రైతులంతా ఆనందం వ్యక్తం చేశారు.



చోడవరం: కొత్తూరు జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద పేదలకు దుస్తులు పంపిణీలో నేతలు



చోడవరం: గోవాడలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మాకవరపాలెం మండలం తామరంలో నివాళులర్పిస్తున్న నేతలు



నాతవరం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స



గొలుగొండ: చీడిగుమ్మలలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు, నాయకులు

ప్రజల హృదయాల్లో వైఎస్సార్ సజీవం

- నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- మహానేతకు గ్రామ గ్రామాన ఘన నివాళులు

నర్సీపట్నం: దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ సజీవంగా ఉన్నారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. శనివారం నర్సీపట్నంలో వైఎస్సార్ 14వ వర్ధంతి నిర్వహించారు. ఇక్కడ అబిద్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రాణం పోసి జనరంజకమైన పాలన అందిస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, పార్టీ టౌన్ మహిళా విభాగం అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, లగుడు స్వామి, వివిధ కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు కర్రి శ్రీనివాసరావు, అర్జున్ వెంకటరావు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆరుగుల్ల రాజుబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, యూత్ అధ్యక్షుడు ధనిమిరెడ్డి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ లోకవరపు శారద, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కణితి అన్నపూర్ణ, కొణతాల వరలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చోడవరం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చోడవరంలో కొత్తూరు జంక్షన్ వద్ద వైఎస్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 200 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. గోవాడలో 150 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, సర్పంచ్, ఉప సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, పుల్లేటి వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగులాపల్లి రాంబాబు, ఉప సర్పంచ్ బొగ్గ శ్యామల, మండల ప్రతినిధి దొడ్డి వెంకట్రావు, పట్టణ ప్రతినిధి దేవరపల్లి సత్య, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ పాల్గొన్నారు. ఆ మహనీయుని విగ్రహాలకు గాంధీ గ్రామంలో సర్పంచ్ గాడి అప్పారావు, వెంకన్నపాలెంలో సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, లక్కవరంలో సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ, గంధవరంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రతినిధి పల్లా నర్సింగరావు, యాదవ సేవా సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జి మొల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు మొల్లి చినఅప్పలనాయుడు, అంబేరుపురంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రతినిధి పప్పల జయదేవ్, ఎంపీటీసీల మాజీ ఫోర్ లీడర్ సూరిశెట్టి నాగదుర్గ గోవింద, ఎంపీటీసీ శరగడం నాగేశ్వరరావు, నర్సాపురంలో పార్టీ మండల ప్రతినిధి దొడ్డి వెంకట్రావు(డీవీఆర్), శీమునాపల్లిలో సర్పంచ్ కొరకూటి భోగేష్, నర్సయ్యపేటలో సర్పంచ్ ఉగ్గిన నాగబాబు, గౌరీపట్నంలో సర్పంచ్ కోన చంద్రరావు, దామునాపల్లిలో సర్పంచ్ బలిరెడ్డి నాగేశ్వరరావు, ఖండిపల్లిలో సర్పంచ్ శానాపతి రాజశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు శానపతి సత్యారావు, లక్ష్మీపురంలో సర్పంచ్ శిరుచోళ్ల గణపతినాయుడు, బెన్నవోలులో డీసీసీబీ డైరెక్టర్ మూడేడ్ల మహాలక్ష్మి శంకరరావు పూలమాలలతో ఘన నివాళులర్పించారు.

మాకవరపాలెం: మండలంలో దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తామరం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలంతా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రామన్నపాలెంలో సర్పంచ్ అయ్యప్ప, వైస్ ఎంపీపీ రాజారావు, కొండల అగ్రహారంలో సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ చిటికెల రమణ, జిల్లా కార్యదర్శి బొద్దు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, పార్టీ మండల అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవింద, నాయకులు భద్రాచలం, ఎంపీటీసీ సభ్యుడు రుత్తల సర్వేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాతవరం: మండలంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. నాతవరంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్‌రజాక్, సర్పంచ్ గొలగాని రాణి, ఎంపీటీసీ సభ్యులు కరక రేణుక, చెక్కా ప్రభావతి, పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పైల పోతురాజు, సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, శృంగవరంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉలబాల శ్రీనువాస్, పి.కె.గూడెంలో పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, గన్నవరం, చమ్మచింత గ్రామాల్లో వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగోపి, ఎం.బెన్నవరంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు, గుమ్మడిగొండలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ శెట్టి నూకరాజు, తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

గొలుగొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఏఎల్‌పురంలో నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, గొలుగొండ, జోగుంపేటలో పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కె.కోటపాడు మూడురోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఎంపీపీ ఘన నివాళులర్పించారు. చౌడువాడలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆకుల సాయి ప్రసాద్, ఎ.కోడూరులో ఎంపీటీసీ లెక్కల గౌతమి, శంకరరావు, బొడ్డు శ్రీను, వి.సంతపాలెంలో సర్పంచ్ లెక్కల దేవీలత, మాజీ సర్పంచ్ వేచలపు సింహాద్రప్పుడు(చలం) వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, రొంగలి వెంకటరమణ, శ్రీకాంత్ శ్రీను, చీపురుపల్లి అచ్చిబాబు, గొర్రుపోటు వెంకటరావు, లెక్కల గోపి, ఆదిరెడ్డి వెంకటరావు, వంటాకు అప్పాజీ, చల్లా మంగ, పైల పైడితల్లమ్మ, బోశం కృష్ణారావు, ఆదిరెడ్డి రామునాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి: మహానేతకు వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు గ్రామ గ్రామాన ఘన నివాళులర్పించారు. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎ. కొత్తపల్లిలో సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మిల ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచే ఉన్నారన్నారు. బోయిలకింతాడలో సర్పంచ్, పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెనుగుపూడి, ములకలాపల్లి, వేచలం, కొత్తపెంట, ఎం. అలమండ, కలిగొట్ల గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మాడుగుల రూరల్: కె.జె.పురంలో రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాళులర్పించారు. నాయకులు ఆడారి కన్నారావు, బీశెట్టి జగ్గప్పారావు, పెంటకోట మాలినాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు యల్లపు శ్రీనివాసరావు, రాపేట గోవింద్, సూరిశెట్టి జగదీష్, సూరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ముకుందపురంలో సర్పంచ్ కర్రి గణేశ్, తాటిపర్తిలో సర్పంచ్ అల్లంగి వెంకట గౌరీదేవిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వి.వి.అగ్రహారం, కింతలి, జి. అగ్రహారం, తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

రావికమతం: గ్రామ గ్రామాన వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. జెడ్.కొత్తపట్నం, గుడ్డిప, మేడివాడ, చినపాచిల, గొంప, దొండపూడి, కవగుంట, గుమ్మాళ్లపాడు, మత్స్యవానిపాలెం గ్రామాల్లో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. రావికమతంలో ఎంపీపీ పైల రాజు పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, కొత్తకోటలో జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు, సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీలం శంకర్రావు, టి.అర్జాపురంలో వైస్ ఎంపీపీ మత్స భవానీప్రసాద్, ఇల్లపు సన్యాసినాయుడు, కొమార ప్రసాద్, రుత్తల బాపునాయుడు, తదితరులు వైఎస్సార్ పాలనను కొనియాడారు.

బుచ్చెయ్యపేట: వాడవాడలా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి నిర్వహించారు. బుచ్చెయ్యపేట, వడ్డాది, దిబ్బిడి, రాజాం, చిన అప్పనపాలెం, విజయరామరాజుపేట, గున్నెంపూడి, సీతయ్యపేట, తురకలపూడి, బంగారుమెట్ట, మంగళాపురం, పీపీ అగ్రహారం, చిన భీమవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీలు దొండా నారాయణమూర్తి, గొంపా చినబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరినాగేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆపరేటివ్ అధ్యక్షులు, నాయకులు అమ్మునాయుడు, మరిసా నాని, పెదిరెడ్ల మాణిక్యం, ముచ్చకర్ల అప్పారావు, కోరుకొండ రమణ, సుంకరి శ్రీను, సయ్యపురెడ్డి కొండబాబు, గుమ్మిడి ప్రసాద్, పొలిమేర కృష్ణ, ఇంటి అప్పారావు, తలారి శంకర్రావు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాలకు కొవ్వూరులో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, రోలుగుంటలో జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, పార్టీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్, కుసుర్లపూడిలో వైస్ ఎంపీపీ కొల్లు సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మద్దు అప్పలనాయుడు, జానకీరాంపురంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వి.రమణ, శరభవరంలో వైస్ ఎంపీపీ-2 దోసపత్తి వరలక్ష్మి, కొమరవోలులో వలంటీర్ మండల కన్వీనర్ గొర్లె రామన్, మాజీ సర్పంచ్ చెల్లమ్మనాయుడు, బుచ్చింపేటలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉలబాల రాము పూలమాలలు వేసి నివాళులర్పించారు. జె.పి.అగ్రహారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులకు సర్పంచ్ చెటికెల పద్మ, తన భర్త వెంకటసత్తిబాబుతో కలసి వైఎస్సార్ చిత్రపటాలను పంపిణీ చేశారు. రోగులకు రొట్టె, పాలు పంచారు.

మాడుగుల: వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా మాడుగులలో శనివారం ఆ మహనీయుడి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ యడ్ల కళావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యురాలు శీలమంతల జ్యోతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీడికాడ: గ్రామాన పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. చీడికాడ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ఎంపీపీ కురచా జయమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు యర్రా అప్పారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. అప్పలరాజుపురంలో సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, జైతవరంలో మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కురచా కుమారి, ఖండివరంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మోసూరి సన్నిబాబు, షేకు సూర్యనారాయణ, సింగంపల్లి ముత్యాలనాయుడు, తాడి సాగర్, బైలపూడిలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, దేవినాయుడుల ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాల వద్ద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



నర్సీపట్నం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



మాడుగుల రూరల్: కె.జె.పురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



మాడుగుల రూరల్: ముకుందపురంలో..



బుచ్చెయ్యపేట: వడ్డాది జంక్షన్‌లో..



బుచ్చెయ్యపేటలో రాజన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



రావికమతం: కొత్తకోటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చీడికాడ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



కె.కోటపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ జగన్మోహన్



రావికమతంలో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



రోలుగుంటలో ...



మాడుగుల: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ కళావతి తదితరులు



గొలుగొండ: నివాళులర్పిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ



గొలుగొండ: ఏఎల్‌పురంలో నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ భాస్కరనాయుడు, సుజాత



దేవరాపల్లి: ఎ. కొత్తపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, భాస్కరరావు

రెండో రోజూ నూతన పింఛన్ల పంపిణీ

రావికమతం: మండలానికి నూతనంగా మంజూరైన 278 పింఛన్లను శుక్రవారం నుంచి స్థానిక నాయకులు గ్రామ గ్రామాన అట్టహాసంగా పంపిణీ చేస్తున్నారు. రావికమతంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మీనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు శనివారం నూతన పింఛన్లు అందించారు. అర్హులెంతమంది ఉన్నా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించి ఆదర్శంగా నిలిచారని మళ్లీ ఆయన్నే గెలిపించుకోవాలని కోరారు.

చౌడువాడలో...

కె.కోటపాడు: వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులకు భరోసా కల్పిస్తుందని వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ తెలిపారు. చౌడువాడ మేజర్ పంచాయతీలో కొత్తగా 28 మందికి పింఛన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. గరుగుబిల్లిలో నూతన లబ్ధిదారులకు శనివారం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. పీఏసీ చైర్మన్ దుక్క పెంటారావు, ఉరుకూటి పైడిబాబు, వలంటీర్ దుక్క సంతోషి పాల్గొన్నారు.

కొవ్వూరులో కొత్త పింఛన్ల పంపిణీ

రోలుగుంట: మండలానికి కొత్తగా 155 పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొవ్వూరులో సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ శనివారం అందజేశారు.



లబ్ధిదారునికి పింఛను సొమ్ము అందిస్తున్న వైస్ ఎంపీపీ సూర్యనారాయణ



పింఛన్ అందిస్తున్న మహాలక్ష్మీనాయుడు, జగన్నాథరావు



పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కాంతమ్మ, పార్టీ సీనియర్ నాయకుడు రాజారావు

ముగిసిన నవరాత్రి దీక్షలు

మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్‌లో సంతోషిమాత అమ్మవారి నవరాత్రి దీక్షలు శనివారంతో ముగిశాయి. శ్రావణ మాసం పురస్కరించుకుని గతనెల 25న పలువురు భక్తులు అమ్మవారి మాల ధారణ చేశారు. చివరి రోజు ఉదయం ఆలయ ఆవరణలో హోమం నిర్వహించి అమ్మవారికి ఇరుముడులు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల అమ్మతల్లినాయుడు పాల్గొన్నారు.